జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 26-5-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 350 పేజీలు: 4 వెల : రూ.7

# డిపోల ద్వారానే.. రేషన్



* సర్వం సిద్ధం చేసిన యంత్రాంగం * జూన్ 1 నుంచి అమలుకు చర్యలు
* హర్షం వ్యక్తం చేస్తున్న డీలర్లు * న్యాయం చేయాలంటున్న ఎండీయూ నిర్వాహకులు

**శ్రీకాకుళం, మే 25 (వార్త):** తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న హయాంలో చౌకధరల దుకాణాల ద్వారానే రేషన్ సరకులను పంపిణీ చేసేవారు. కార్డుదారులు ప్రతినెలా రేషన్ డిపోల వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకునేవారు. డిపోల వద్ద కొందరు డీలర్లు అవకతవకలకు పాల్పడుతున్నారని భావించి, గత వైసీపీ ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పథకాన్ని ప్రారంభించింది. ఎండీయూ ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసింది. అయితే ఇంటింటికీ వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పి వీధి చివరన ఉంచి అందించేవారు. నడిరోడ్డుపై నుంచొని రేషన్ బియ్యం అందుకునే పరిస్థితి ఉండేది. వాలంటీర్లు ముందుగానే కార్డుదారులకు ఎప్పుడు బియ్యం వాహనం వస్తుందో సమాచారం అందించేవారు. దీంతో కార్డుదారులు వాహనం రాక కోసం పడిగాపులు కాసేవారు. ఆరోజు రేషన్ తీసుకోకపోతే ఇక రానట్లే. దీంతో రాయితీ బియ్యం పక్కదారి పట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ బియ్యం ఎండీయూల ద్వారా పంపిణీలో జరుగుతున్న అక్రమాలపై దృష్టి సారించింది. ఏకంగా కొందరు సిబ్బందిని ప్రజల్లోకి పంపిణీ సర్వే కూడా చేయించింది. ఆ నివేదికల మేరకు కూటమి ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దు చేసింది. జూన్ 1 నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా రాయితీ సరకుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకూ రేషన్‌డిపోల ద్వారా సరుకులు అందజేయనున్నట్టు పేర్కొంది. మంత్రి నాదెండ్ల మనోహర్ ఇదే విషయం ప్రకటించిన తర్వాత రేషన్ డిపోల డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఎండీయూలు మాత్రం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఐదేళ్ల పాటు ఇంటింటికీ వెళ్లి వాహనాల ద్వారా సరుకులు పంపిణీ చేశామని, తమ పరిస్థితి ఏంటని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై ప్రభుత్వం ఇంకా ఎటువంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో వారి పరిస్థితి కూడా వాలంటీర్లు మాదిరిగానే మారింది. ఇకపై ఎండీయూ వాహనాలను మాత్రం ఆపరేటర్లకు అప్పగించాలని భావించినప్పటికీ ఇంకా ఎటువంటి నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకోలేదు.



## అక్రమాలకు స్వస్తి పలికేలా యాప్

పేదలకు అందిస్తున్న నిత్యావసర సరకుల పంపిణీపై ఎంత నిఘా ఉంచినా ఎక్కడో ఒకచోట పక్కదారి పడుతూనే ఉంది. ఈ క్రమంలో ఈ-పౌరసరఫరాల యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిలో చౌకధరల దుకాణం, డీలరు, ప్రాంతం తదితర వివరాలన్నీ నమోదు చేస్తారు. జిల్లా పాలనాధికారి నుంచి మండల స్థాయి అధికారుల వరకు దీనిని చూసే వీలుంటుంది. ప్రభుత్వం నుంచి నిత్యావసరాలు ఎంత కేటాయించింది.. లబ్ధిదారులకు ఎంత పంపిణీ చేశారనే వివరాలు దుకాణాల వారీగా అందుబాటులో ఉంటాయి. సరకుల సరఫరాకు, పంపిణీకి వ్యత్యాసాలున్నాయో తెలుసుకోవచ్చు. ప్రతినెలా 1 నుంచి 17వ తేదీ వరకు అధికారులు తనిఖీలు నిర్వహిస్తారు. సదుపాయాల కల్పన.. చౌకధరల దుకాణాల నుంచి రేషన్ సరకుల పంపిణీ తిరిగి పునఃప్రారంభం కానుండడంతో ఈ పోస్ యంత్రాలు, తూకం వేసే కాటాలు సక్రమంగా ఉన్నాయా.. లేదా, కార్డుదారులకు కనీస సదుపాయాలు కల్పించేందుకు దుకాణదారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దుకాణాల చిరునామా తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేయనున్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వారి ఇంటి వద్దకు రేషన్ డీలర్లే వెళ్లి సరకులు అందించనున్నారు.

## రేషన్ బియ్యంలో.. తరుగు

* బస్తాకు సుమారు ఆరు కిలోలు మాయం
* పలాస సివిల్ సప్లయి గొడౌన్, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద అక్రమాలు
* ఇదేమిటని ప్రశ్నిస్తే రేషన్ వేధింపులు

**పలాస, మే 25 (వార్త) :**

ప్రభుత్వం పేద వర్గాలకు ఉచితంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని సైతం కొందరు అధికారులు తరుగు పేరిట మాయ చేస్తున్నారు. సివిల్ సప్లయి గొడౌన్లు, ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ డిపోలకు బియ్యం రవాణా అవుతుంది. ఈ పాయింట్ల వద్దే అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. 50 కేజీల బస్తాలో సుమారు ఆరు కిలోల వరకూ బియ్యం తక్కువగా ఉంటోంది. ఈవిషయమై డీలర్లు ఎవరైనా ప్రశ్నిస్తే వారికి రేషన్ పంపిణీ జాప్యం చేస్తున్నారు. ఈవిషయం బహిరంగమే అయినప్పటికీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు సివిల్ సప్లయి గొడౌన్‌లో అధికారులు, సిబ్బంది, ఎంఎల్ఎస్ పాయింట్లలో ఉన్న సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో డీలర్లు ఈ నష్టాన్ని కార్డుదారులపై వేస్తున్నారు.



# రౌడీషీటర్లకు.. పోలీస్.. కౌన్సెలింగ్

**శ్రీకాకుళం క్రైం, మే 25(వార్త):** జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో సీఐలు, ఎస్ఐలు రౌడీ షీటర్లకు, నేరచరిత్రగలవారికి, పాత నేరస్తులకు, చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగా లని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షిందిలేదని హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగిస్తే రౌడీషీటర్లపై చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సత్ప్రవర్తనతో మెలిగితే రౌడీషీట్లు తొలగిస్తామన్నారు.





జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక



**శ్రీకాకుళం, మే 25(వార్త):** ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక సోమవారం జిల్లా పరిషత్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అర్జీదారుల అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విచ్చలవిడిగా బెల్టుషాపులు..!

**-అర్ధరాత్రి దాకా అమ్మకాలు**

**(సరుబుజ్జిలి)**



సరుబుజ్జిలి మండలంలో బెల్టు దుకాణాలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు పల్లెలు, తేడా లేకుండా ఏరులైపారుతున్నాయని తెలిసినా... అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారని.. ప్రజల ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ,కాఫీలకు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. వైన్ షాప్ లలో డబ్బులు వుంటేనే, 10 గంటల తరువాత నే విక్రయిస్తారు, కానీ బెల్ట్ షాప్ లలో 24 గంటలు అందుబాటులో వుంటూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాజ్యంగా మారుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టుదుకాణాలు కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

లిక్కర్ డాన్లు కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. మండల వ్యాప్తంగా సుమారు నాలుగు వందల నుంచి ఐదు వందల వరకు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్పీ కంటే రూ.50 నుంచి రూ.100 లు ఎక్కువకు విక్రయిస్తు మద్యం ప్రియుల జేబులకు కన్నం పెడుతున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం, నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదురాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు. దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్ట పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనీ, ప్రజల జేబులకు పడిన చిల్లులు ఆగుతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



## పలు కుటుంబాలను పరామర్శించిన శివాజీ



**మందస, మే 25(వార్త):** మందస మండలంలోని పలు కుటుంబాలను మాజీ మంత్రి గౌతు శ్యాంసుందరశివాజీ పరామర్శించారు. హరిపురానికి చెందిన ఇప్పిలి రాఘవరావు అనారోగ్యంతో బాధ పడుతుండగా, ఆయనను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన దున్న సీతారాంను పరామర్శించారు. సిగలపుట్టుగ గ్రామానికి చెందిన మహిళ కార్యకర్త, ఇటీవల మరణించిన మర్రిపాడు గ్రామానికి చెందిన బొడ్డు బృందావత్ కుమారుడు బొడ్డు మురళి మరణించిగా వారి కుటుంబాలను పరామర్శించి, సంతాపం తెలిపారు. శివాజీ వెంట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, బైరిశెట్టి గున్నయ్య, సాలిన మాధవరావు, నవీన్‌యాదవ్, తులసి తదితరులు ఉన్నారు.

## గుజరాత్ జనసేన సేవా ట్రస్ట్ ఆర్ధికసాయం



**పలాస, మే 25(వార్త):** వజ్రపుకొత్తూరు మండలం గరుడుభద్ర గ్రామానికి చెందిన రుక్మిణి భర్త క్యాన్సర్ బారినపడి చికిత్స పొందుతున్నారని తెలిసి గుజరాత్ జనసేన సేవా ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. డోకులపాడుకు చెందిన వడ్డి భారతి ఆరోగ్య పరిస్థితి బాగోలేనందువలన వారికి కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. జనసేన సేవా ట్రస్ట్ అధ్యక్షులు మూగి వేణు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చెయ్యాలని ఆశగా ఉందని అయితే మీ అందరూ దీవెనలు ప్రోత్సాహం మా ఎల్లప్పుడు ఉండాలని కోరారు. కార్యక్రమంలో జనసేన సేవా ట్రస్ట్ సభ్యులు సోమేశ్వరరావు, జోగారావు, జామి శ్రీను, వజ్రపుకొత్తూరు సీనియర్ జనసేన నాయకులు పుక్కళ్ళ ఉమామహేశ్వరరావు( శంకర్ రిషి వడ్డి, డోకులపాడు టీం జనసేన అధ్యక్షులు గిరిబాబు లండ, ఉపాధ్యక్షులు బాలకృష్ణ వడ్డి, శేషగిరి, ప్రశాంత్, సాగర్ మడ్డు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పెంటపోలమ్మ మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**పలాస, మే 25(వార్త):** కాశీబుగ్గ పదోవార్డు పెంటవీధి పొందరవీధిలో వెలసియున్న పెంటపొలమ్మ అమ్మవారి జాతర వచ్చే నెల జూన్ 6,7,8,9,10 తేదీ లో ఐదు రోజుకు పాటు జరిగే మహోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ సభ్యులు పెంట సంజీత్, రూప్ సుందర్ ,విజయ్,ఉమాకాంత్, శివ, రాజేందర్, కామేస్ లు అన్నారు. ఆదివారం కాశీబుగ్గ లో ఉన్న పెంటపొలమ్మ అమ్మవారి ఆలయం లో కమిటీ అన్ని వీధుల కమిటీ సభ్యులు తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులు పాటు అమ్మవారికి ప్రత్యేక మైన కార్యక్రమాలు నిర్వహిస్తామని, 6వ తేదీన అమ్మవారికి మంగలస్నానం,సాంస్కృతిక కార్యక్రమాలు,7వతేదీన సహస్ర కుంకుమార్చన,8వ తేదీన ఆదివారం ఉదయం ముర్రటలు సర్వదర్శనం,9వ తేదీన .ఆహా దీపారాధన,చివరి రోజున ఘటోత్సవములు మహిళలు చే ఊరేగింపు డప్పులు, వేషాలు,మంగలమేల,తప్పుడు గుళ్ళు కాళికా వేషాలు తో ఉంటుంది అని అన్నారు.ఐదు రోజులు కూడా రాత్రి సమయం లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అదేవిధంగా ప్రతీ వీధిలో రోజు పగటి వేషాలు, రాత్రి స్టేజి వేషాలు,లక్కీ డ్రా కూడా ఉంటుంది అన్నారు.పలాస కాశీబుగ్గ మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు బాచ్చి అమ్మవారిని దర్శనం చేసుకోవాలని అన్నారు.అనంతరం జాతర కరపత్రాలు కమిటీ సభ్యులు విడుదల చేసారు.కార్యక్రమంలో కమిట్ సభ్యులు హరి,పూర్ణ,నేతాజీ, అనిల్,సుధాకర్,కన్నా,విశ్వనాధం,ప్రసాద్,సాయి,ప్రసన్న,అజాయ్ ,రాజేష్ తదితరులు ఉన్నారు.



## పత్రికల పఠనం హాబీగా మారాలి

**మందస, మే 25(వార్త):** పత్రికల పఠనం హాబీగా మారాలని మందస శాఖా గ్రంథాలయం గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పత్రికల ప్రాధాన్యతను వివరించి, వాటిని చదివించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి పత్రికల పఠనంతో లోక జ్ఞానం పెరుగు తుందన్నారు. ప్రపంచంలో జరిగే వింతలు, విశేషాలు తెలుసుకోవచ్చునన్నారు. గ్రంథాలయం గ్రంథాలయాధికారిణి జె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి



**పలాస, మే 25(వార్త):** తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి యు మాధురి అన్నారు. అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా ఆదివారం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నందు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సూచనలు మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో బస్టాండ్ లో, రైల్వే స్టేషన్ లో, జాతరలో జనం రద్దీ గుండె ప్రదేశాలలో తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని మగ పిల్లల్ని వెట్టిచాకిరికి ఆడవాళ్లు ఇతర దేశాల్లో అమ్మి వేస్తున్నారని అందువల్ల వాళ్ళ జీవితం ఛిద్రం అవుతుందని అందువల్ల ఎవరైనా ఒంటరిగా ఉన్న పిల్లల్ని చూస్తే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు గాని, బాలల సంరక్షణ సంస్థలని లేదా 100,1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు బికేఆర్ పట్నాయక్, ఏజీపీ పిండి వెంకట్రావు, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జివిఎంసి అనిల్ రాజు, న్యాయవాదులు లోకేశ్వరరావు, దేవరాజు, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, కానిస్టేబుల్ బాబురావు, పారా లీగల్ వాలంటరీ సునీల్ కుమార్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## 80 అడుగుల రోడ్డులో రోజూ యోగాంధ్ర

**శ్రీకాకుళం, మే 25(వార్త):** శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహణ జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెప్మా అధికారులు, సిబ్బంది యోగాంధ్ర లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 80 అడుగుల రోడ్డులో ప్రతీ రోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. యోగాంధ్ర - యోగా శిక్షణ తరగతులు ప్రతి రోజూ ఉదయం 6:30 నుండి 7:30 వరకు 80 అడుగుల రోడ్డులో కొనసాగుతాయి. యోగా శిక్షణలో పాల్గొనడానికి అందరూ ఆహ్వానితులు. ఈ కార్యక్రమానికి మెప్మా ఉద్యోగులు, స్వయం సహాయక బృందాలు, నగర ప్రజలు హాజరయ్యారు. సుమారు 300 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ అధికారి డా. పి. జగదీష్, మెప్మా పీడీ, సిబ్బంది, ఆయుష్ కాంపౌండర్ జె. చంద్రశేఖరరావు, యోగా శిక్షకులు మురళి, స్వాతి పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నేడు అన్నపూర్ణమ్మ ఆలయ 15వ వార్షికోత్సవం



**మందస, మే 25(వార్త):** మందస గ్రామదేవత అన్నపూర్ణమ్మ ఆలయ 15వ వార్షికోత్సవం ఈ నెల 27న నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిథులు తెలిపారు. ఆ రోజు ఉదయం 7గంటలకు ఇప్పిలి ఋషి గురుభవాని పర్యవేక్షణలో భవానీ స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమం నిర్వహించబడు తుందన్నారు. 8గంటలకు దేవాంగుల వీధి నుంచి గ్రామ దేవత గుడి వరకు ముగ్రాటలతో ఊరేగింపు జరుపుతామన్నారు. అనంతరం భక్తులతో చల్లదనం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆ రోజు మధ్యాహ్నం 11గంటల నుంచి నారాయణసేవ కార్యక్రమం జరుగు తుందని, భక్తులు కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



## వంశధారలో పడి మత్స్యకారుడి మృతి

**పోలాకి, మే 25(వార్త):** పోలాకి మండలం రాజారాంపురం గ్రామానికి చెందిన మత్స్యకారుడు వంశధార నదిలో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే శనివారం రాత్రి పది గంటల సమయంలో వేటకు బయలుదేరిన దౌలపల్లి గురుమూర్తి (52) వంశధార నదిలో గల్లంతయ్యాడు. ఆదివారం ఉదయం పది గంటల సమయంలో ఒడ్డుకు చేరుకోవడంతో స్థానికులు మృతదేహాన్ని గుర్తించారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. ఎస్సై రంజిత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అపూర్వ జ్ఞాపకశక్తిపై అవగాహన



**ఆమదాలవలస, మే 25(వార్త):** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి లక్ష్ముడు పేట 22వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల అద్భుత శిక్షణ అపూర్వ జ్ఞాపకశక్తి ఎలా అవగాహన చేసుకోవాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ జ్ఞాపకశక్తి ట్రైనర్ బొడ్డేపల్లి నరేష్ కుమార్ ఆనంద ఫౌండేషన్ వారి సహకారంతో పిల్లలకు జ్ఞాపకశక్తి ఎలా పెంపొందించాలో అనే అంశంపై అవగాహన కల్పిస్తూ చదువు కొనే పదాలని ఆట వస్తువుల గుర్తుంచుకొని ఎలా అవగాహన చేసుకోవాలో వాళ్లకి అర్థమయ్యే రీతిలో గుర్తుండేలా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, గ్రామస్తులు యువత అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనంద ఫౌండేషన్ స్థాపకులు పైడి మనోహర్‌కి, అద్భుత శిక్షణ అందించిన బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ బొడ్డేపల్లి నరేష్ కుమార్‌కి గ్రామస్తులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## భక్తి,శ్రద్ధలతో మహాలింగార్చన



**శ్రీకాకుళం, మే 25(వార్త):** ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామి వారి అనివెట్టి మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో ఆదివారం ఆలయవేదపండితులు, అర్చకులు శివ పంచాయతన సహిత మహాలింగార్చన నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి శంకర శర్మ ఆధ్వర్యంలో పూజ జరిగిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి టికెట్లు రూపేణీ రూ.8,84,100లు, పూజలు, విరాళాల రూపంలో రూ.81,496లు, ప్రసాదాల రూపంలో రూ.2,64,155లు ఆదాయం ఆదివారం వచ్చిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

## జనసేన క్రియాశీలక సభ్యత కార్డ్స్ పంపిణీ

**బూర్జ, మే 25(వార్త):** బూర్జ మండలం హన్నమయ్యపేట గ్రామంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తకోట నాగేంద్ర మండల అధ్యక్షులు కోరుకొండ మల్లేశ్వరరావు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి క్రియాశీలక సభ్యత్వ కార్డ్స్ నీ హనమయ్య పేట గ్రామంలో జనసేన సభ్యత్వాలు చేసుకున్న కుటుంబ సభ్యులు ఇంటి ఇంటికి వెళ్లి అందజేశారు. మరియు సభ్యత్వం ఒక్క గొప్పతనం వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని మరియు జనసేన జనసేన పార్టీ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు సెపెన రమేష్ మండల ఉపాధ్యక్షులు, కరణం రాంబాబు, పైడి హేమంత్ కుమార్, బొంగు రాంబాబు,రమణ, హన్నమయ్యపేట జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# యుద్ధప్రాతిపదికన సాగునీటి వనరుల నిర్వహణ పనులు

**-వంశధార ఎడమ ప్రధాన కాలువతో పాటు**

**ఉపకాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభం**



**పలాస, మే 25(వార్త):** ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని అనే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంకల్పం మేరకు అన్నదాతకు ఆసరాగా యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాశీబుగ్గ ఎల్సి గేట్ వద్ద ఉన్న వంశధార ఎడమ కాలువ పూడిక తీత పనులు ఆదివారం టిడిపి నాయకులు ప్రారంభం చేశారు. వంశధార ఎడమ ప్రధాన కాలువకు సంబంధించిన గుర్రాలగెడ్డలో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది ముందస్తుగానే వంశధార కాలువ నుంచి సాగునీటిని రైతులు చెంతకు చేర్చేందుకు ఎమ్మెల్యే శిరీష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సాగినీటి వనరులను అభివృద్ధి చేసేందుకు కోటి రూపాయల నిధులు మంజూరవగా, ప్రధానంగా వంశధార కాలువతో పాటు మిగిలిన ఉపకాల్వలను అభివృద్ధి చేసేందుకు రూ. 85 లక్షలు వెచ్చించనున్నట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు, నీటి సంఘాల అధ్యక్షులు నీటి వనరుల స్థితిగతులను అంచనా వేసి, నివేదిక రూపొందించా రని కొనియాడారు. రెండు వారాల్లో పూడికతీత పనులను చేపట్టి సాగునీటిపారుదలకు ఉన్న అడ్డంకులను అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బడ్డ నాగరాజు, లోడగల కామేశ్వరరావు, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు గొనప నిరంజన్, లక్ష్మీపురం నీటి సంఘ అధ్యక్షులు సిస్టు మురళి, నగరంపల్లి నీటి సంఘం అధ్యక్షులు దువ్వాడ అప్పారావు, కవిటి నీటి సంఘ అధ్యక్షులు దాసరి దాసరథి. అమలకుడియా నీటి సంఘ అధ్యక్షులు వరిశ తారకేశ్వరరావు, టిడిపి నాయకులు గాలి కృష్ణారావు, గురుటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, కే నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభ్యున్నతికి రెడ్‌క్రాస్ చేదోడు..వాదోడు





**శ్రీకాకుళం, మే 25(వార్త):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ చైర్మన్ పి జగన్మోహన్ రావు గారు మాట్లాడుతూ గిరిజన అభ్యున్నతికి రెడ్ క్రాస్ లాంటి సంస్థలు చేదోడు వాదోడుగా ఉండాలని, వారికి అవసరమైన వృత్తి నైపుణ్యాలు అందించడం ద్వారా యువత ఆర్థికంగా నిలబెట్టడానికి అవకాశం కలుగుతుంది, వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల్లో కూడా సాంకేతికత మరియు మార్కెటింగ్ నైపుణ్యాలు అందించాలి అని మందస మండలం బలియా వాడ గ్రామం, తాళ్ల గోరెటి పంచాయితీ మరియు చీపి గ్రామం మరియు పంచాయతీ గ్రామాల్లో మాట్లాడుతూ అన్నారు. ఇండ్లు పాడైపోయి వర్షానికి నీళ్లు కారుతున్న తాటి ఇండ్లలో నివసిస్తున్న 42 కుటుంబాల వారికి టార్పులిన్, వంట సామాగ్రి కిట్, దుప్పటి తదితర సామాగ్రి చైర్మన్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. రెడ్ క్రాస్ సిబ్బంది కె. సత్యనారాయణ, జి. రమణ, కొండ చర్యలు పడినప్పుడు, వరదలు, తుఫాన్లు వచ్చిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుని ప్రాణ ఆస్తి నష్టని తగ్గించుకోవాలనే అంశంపై అవగాహన జరిగినది. ఈ కార్యక్రమానికి సభ్యులు నూక సన్యాసిరావు( ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్) రెడ్ క్రాస్ సిబ్బంది ఉమాశంకర్, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇచ్ఛాపురం, మే 25(వార్త):** ఎం.తోటూరు సత్యసాయి రెసిడెన్సియల్ హై స్కూల్ 1998-99 బ్యాచ్ 10 వ తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేలన ఆదివారం వి. జె ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఇందులో బాగంగా తమతో పాటు చదివి ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న వారిని తమకు చదువూ చెప్పిన గురువులు దివాకర్ రెడ్డి, నాగేశ్వరావు, దేవరాజు, లోహి దాస్, దుదిష్టిని సత్కరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ విజయవంతానికి గుర్తు గా ఆర్మీ ఉద్యోగులు దాసరి సాయిక్రిష్ణ, బి.మేఘనాథ్,టి. శంకర్, కె.నరేంద్ర, వై.కరుణాకర్, కె.జనార్ధన్‌ను సత్కరించారు. సత్య సాయి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురువు దివంగత క్రిష్ణమూర్తిని స్మరించుకుంటు నివాళులర్పించారు. ఆయన సతీమణి కరస్పాండెంట్ లక్ష్మిని సత్కరించారు. కాసేపు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆడారు, పాడారు భవిష్యత్ కార్యాచరణ పై ప్రణాళికలు రూపొందించుకున్నారు.

# రైతులకు సబ్సిడీపై పశుదాణా

**పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**పాతపట్నం, మే 25 (వార్త):** రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న పశుదాణాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. రైతుల అభ్యున్నతికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆదివారం పాతపట్నంలోని తన క్యాంపు కార్యా లయంలో రాయితీపై ఇస్తున్న పశుదాణాను పాడి రైతులకు పంపిణీ చేశారు. నియోజకవర్గం మొత్తం మీద ఈ కార్యక్రమం చేస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మంచు కరుణాకరరావు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు శైలాడ సతీష్, పైల బాబ్జి, సలాన మోహనరావు, ధనుంజయరావు, సారవకోట ఇన్‌చార్జి ఏడీ లోకనాథం, రైతులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546